# మెరుపు మెరిసింది



-యురేకా

బాల భానుని ఉషఃకిరణాలు ఇంటి చూరు సందులోంచి వేడిగా కళ్ళపై పడుతూ జానకి కలత నిద్రను పాడుచేశాయి. ఇంటి ఎదురుగా కొళాయి దగ్గర అమ్మలక్కల బిందెల చప్పుళ్ళు గోల గోలగా వినిపిస్తున్నాయి. ప్రక్కలోని బాబు అటు వైపు తిరిగి గుక్క తిరక్కుండా ఏడుస్తున్నాడు.


భారంగా లేచి బాబును తన గుండెలకు హత్తుకుంది. బాబు శరీరం వేడిగా తగిలింది.

రెండు రోజులుగా ఆ పసికందుకు పాలు పట్టడం లేని దౌర్భాగ్యానికి తోడుగా మాయదారి జ్వరం!

బాబుకు విరోచనాలు అయి సొమ్మసిల్లినపుడు డబ్బులేని కారణంగా తను ఏమీ చెయ్యలేక పోయింది. ప్రక్కింటి పిన్నిగారు సమయానికి డబ్బు సాయం చెయ్యకపోతే తను ఏమయ్యేదో !!

లాభం లేదు-డాక్టరును మళ్ళీ మందడిగినా నిష్ప్రయోజనం!

ఎడతెరిపిలేని ఆలోచనలతో తల తిరిగిపోతూంది. కడుపు నకనలా కాలిపోతుంటే, ప్రేగులు కదులుతున్నాయి. నాలిక ఎండిపోయింది. నాలుగురోజుల నుండి గంజినీళ్ళు కూడా కరువయ్యాయి. రెండు రోజులై బాబుకు పాలులేవు.



ఎదురుగా గోడకు తగిలించిన ఫోటో. అది తన ఆరాధ్య దైవమని నమ్మిన కృష్ణది.

క్రిందటి సంవత్సరం నుంచి తనను వెక్కిరిస్తున్నట్లు నవ్వుతూ చూస్తున్నాడు. కాయను కాచేలా చూసిన కళ్ళు ఇప్పుడు ఎర్రని అగ్నిగోళాల్లా మారిపోయాయి. కారణం-తను మోసపోయింది.

రోజు రోజుకు రూపాయి విలువ తగ్గిపోతున్నట్లే ఇంట్లో కిరోసనాయిలు లేని దీపం వెలుగు క్షణక్షణానికి తగ్గిపోతుంది. బయట రోడ్డుమీద మిణుకు మిణుకుమంటూ చిరువెలుగు కనిపిస్తోంది.

బంగారం ధర పెరిగిపోతున్నట్టు ఆ వెలుగు ఇంకా పెద్దదవుతూంది. ఎవరిదో పెళ్ళి వూరేగింపు వస్తుంది.

పెళ్ళి!

తనకాయోగం లేదు.


తను పెళ్ళి కాకుండానే తల్లి అయింది.

అదంతా ఓ పీడ కల.

బాబు వయస్సు ఆరుమాసాలు. సరిగ్గా సంవత్సరమై కృష్ణ వెళ్ళిపోయాడు.

కృష్ణ తనను అలా చేస్తాడని ఎన్నడూ వూహించలేదు.

తన తండ్రితో చేరికగా వుంటూ,



కథా నిలయం
శ్రీకాకుళం

ఎదురుగా గోడకు తగిలించిన ఫోటో। అది తన ఆరాధ్య దైవమని నమ్మిన కృష్ణది.

క్రిందటి సంవత్సరం నుంచి తనను వెక్కిరిస్తున్నట్లు నవ్వుతూ చూస్తున్నాడు. కాయను కాచేలా చూసిన కళ్ళు ఇప్పుడు ఎర్రని అగ్నిగోళాల్లా మారిపోయాయి. కారణం-తను మోసపోయింది.

రోజు రోజుకు రూపాయి విలువ తగ్గపోతున్నట్లే ఇంట్లో కిరోసనాయిలు లేని దీపం వెలుగు క్షణక్షణానికి తగ్గిపోతుంది. బయట రోడ్డుమీద మిణుకు మిణుకుమంటూ చిరువెలుగు కనిపిస్తోంది.

బంగారం ధర పెరిగిపోతున్నట్టు ఆ వెలుగు ఇంకా పెద్దదవుతూంది. ఎవరిదో పెళ్ళి వూరేగింపు వస్తుంది.

పెళ్ళి!

తనకాయోగం లేదు.

తను పెళ్ళి కాకుండానే తల్లి అయింది.

అదంతా ఓ పీడ కల.

బాబు వయస్సు ఆరుమాసాలు. సరిగ్గా సంవత్సరమై కృష్ణ వెళ్ళిపోయాడు.

కృష్ణ తనను అలా చేస్తాడని ఎన్నడూ వూహించలేదు.

తన తండ్రితో చేరికగా వుంటూ,

కష్టసుఖాల్లో పాలుపంచుకున్న కృష్ణకు ఇంత కర్కశ హృదయం ఉంటుందని కలలో కూడా భావించలేదు.

తండ్రి చనిపోయిన తరువాత తను దిక్కులేనిదయింది. అప్పుడు తన్ను పూరడించి తియ్యని మాటలతో పెళ్ళిచేసుకుంటానని చెప్పాడు అతను. తన పాలిట కల్పవృక్షమని నమ్మింది.

తనను తాను అర్పించుకుంది.

ఇల్లు అమ్మగా వచ్చిన నాలుగు వేలు, మిగిలిన సామానుతో అతనితో వచ్చేసింది.

తండ్రి చనిపోయిన తరువాత అంతకుముందు చేసిన కలప వ్యాపారము మానేసాడు కృష్ణ.

ఉద్యోగ ప్రయత్నం చేస్తున్నానని వెళ్ళాడు. ఇంతవరకూ తిరిగి రాలేదు.

తను అమాయకురాలు కాకపోతే ఇలా జరిగేదా? ఇంతకుముందే కృష్ణకు పెళ్ళయిందని తెలిస్తే తను మోసపోయేదా?

తను వంచితురాలు!

నోరు ఆరిపోతూంది, కళ్ళు తిరుగుతున్నాయి.

ఈవేళ అయినా పిన్నిగార్ని బియ్యమడిగి పొట్టనింపకోవాలి. పిన్నిగారికి ముందే చాలా బాకీ. అడిగితే ఏమంటుందో ఏమో! ఏమైనా ప్రతిమాలి బియ్యం తెచ్చుకోవాలి.

ఆడదాని బ్రతుకు అరిటాకు వంటిదని అన్నారు. తన విషయంలో అది నిజమైంది.

పొట్ట పోషించుకోడానికి తను చెయ్యని పనిలేదు. చివరికి కూలి పనికి కూడా తయారయింది. కాని తను పని చెయ్యడానికి పనికిరాలేదు.

ఉయ్యాల్లో బాబును పడుకోపెట్టి చెట్టుకు వ్రేలాడదీసి, కట్టడం పనికి కూడా వెళ్ళి సున్నం బొచ్చెలు మోసింది. ఇటుకలు అందించే పనీ చేసింది. అన్నిటికీ తన అందమే అడ్డొచ్చింది. అందరూ తనకు ఆశలు చూపారు.

"ఆడదానివి నువ్వేం పని చేస్తావు? వెళ్ళు-వెళ్ళు" అన్నారు కొందరు.

"ఎనిమిదవ తరగతి చదివావు. నీకెవరిస్తారు ఉద్యోగము?" అన్నారు కొందరు.

అబ్బా!.... ఆకలి! కడుపులో మంట! బాబు ఏడుస్తున్నాడు. జ్వరం వచ్చినట్టుంది. మందులియ్యక పోవడం వల్లే ఎక్కువవుతోందని డాక్టరుగారు చెప్పారు. తరువాత ఏమైనా జరిగితే?

అలా జరక్కూడదు. "బాబును ఎలాగైనా రక్షించుకోవాలి! ఏదైనా వస్తువైనా అమ్మడానికి తన దగ్గర ఏమీలేదు. వీధిలో అందరకీ బాకీలే ఉన్నదంతా కృష్ణకు సమర్పించుకుంది. అంతా తను చేసుకుందే!"

ఇన్ని రోజులూ ఇలా గడుపుకొచ్చింది. ఇకనుండి అలా వీలుపడదు ఏలాగైనా డబ్బు కావాలి! ఏం చేస్తుంది?

ఆలోచిస్తూంటే ప్రక్కింటి పిన్నిగారు జ్ఞాపకం వచ్చారు ఆవిడ ఆడపిల్లలను తార్చే వ్యాపారం చేస్తుంది. ఆవిడ దగ్గరకు ఎంతమందో ఆడపిల్లలు వస్తుంటారు. తనకు ఒకసారి ఆశ చూపించింది. 'నీవు తలచుకుంటే డబ్బు నీ కాళ్ళ దగ్గరకు వస్తుంది.' అంది.

ఆ మాటలు జ్ఞాపకానికి వచ్చినపుడు మానని పుండుపై బాకులా గుచ్చుకున్నాయి కాని ఆ బాధను తన దారిద్ర్యం అట్టేసేపు నిలవివ్వలేదు. ఆమె ఆపదలో ఆదుకున్నప్పుడు ఒక దేవతలా భావించేది. ఆ స్తుతాలుగా తలచింది.

అబ్బా! కడుపులో మంట!

ఆకలి, రోగం తినేస్తుంటే జానకి ఇక ఆలోచించలేకపోయింది. ఒక్క గంతులో ప్రక్కింటి పిన్నిగారి ఇంటికి వెళ్ళింది.

"పిన్నిగారూ!" అని పిలిచి తలవంచుకొంది.

తన మాట చెల్లినందుకు పిన్నిగారు నవ్వుతూ, "ఇందాక నీవు అడిగావు కదమ్మా!" అంటూ బియ్యం తీసి ఇచ్చింది.

జానకికి ప్రాణం లేచి వచ్చినట్లయింది. "పిన్నీ! బాబుకు ఒళ్ళు వేడిగా ఉంది. రెండు రోజులనుండి పాలులేక ఏడుస్తున్నాడు" అని చెప్పింది.

"డాక్టరు దగ్గరకు తీసుకెళదామమ్మా! ధైర్యంగా ఉండాలమ్మా!" అంటూ పిన్నిగారు ముసిముసి నవ్వులు నవ్వారు. పిన్నిగారితో చెప్పి వచ్చేసింది.

పిన్నిగారిచ్చిన బియ్యం కడుపులో చోటుచేసుకున్నాయి. పెట్టెలో పట్టు చీర, సిల్కు జాకెట్టు తొడుక్కుంది. మట్టి కుండలోని నీటితో ముఖం కడుక్కుంది. పిన్నిగారిచ్చిన ఫేసు పౌడరు రుద్దుకుంది. తలకు నూనె రాసుకుంది. జడలో మల్లె పూలు పెట్టుకుంది!

అపుడే మొదటి ఆట సినిమా విడిచిపెట్టి వస్తుంది. రోడ్డుపై

రిక్షాలు నడుస్తున్నాయి. దూరంగా రైలు వస్తున్న శబ్దం వినిపిస్తుంది. నిముషానికి వందసార్లు కొట్టుకొనే తన గుండె దడదడలు వినిపిస్తు న్నాయి.

తను చేయబోయేది నీచమైన పని! కానీ చెయ్యాలి! ఎలాంటి పని అయినా చెయ్యాలి! బాబుకోసం బ్రతకాలి! వాడికి పాలులేవు— మందులులేవు. ఎప్పటికైనా ఇలా బ్రతక్క తప్పదు. ఎదురింటి ముస లాయన నవ్వులు!

తనతండ్రి అన్నమాటలు జ్ఞాప కానికి వచ్చాయి. "నీకు లోకం సంగతి తెలియదమ్మా!" అని.

తను చివరికి ఆత్మహత్యకూడా చేసుకోలేదు. తను బ్రతకాలి! తన బాబుకోసం బ్రతకాలి!

ఆలోచిస్తూనే మంచంపై చింకి దుప్పటి పరిచింది. ఆరునెలల పసి కందును గుండెలకు హత్తుకుంది. పైన మంచు కురుస్తోంది. చలి- భరించలేని చలి! గుడిసెలోని చిల్లులగుండా చలిగాలి చొచ్చుకు వస్తూంది. పసికందు వణికి పోతు న్నాడు. గుడిసెకు ఉయ్యాల వ్రేలాడ దీసింది. క్రింద కుంపటి పెట్టింది.

ఉయ్యాలలో బాబును వేసి ఊపు తూంది. 'తెల్లవారగానే డాక్టరు దగ్గ రకు వెళ్ళి బాబును చూపించాలి' అనుకుంటూ కాసేపు ఉయ్యాల వూపి, బాబు నిద్రపోగానే వచ్చి మంచంపై వాలిపోయింది.

అంతలో కిర్రుమంటూ తలుపు తెరవబడింది. ఎవరో లోపలకు వచ్చారు. ఎవరో కాదు-పిన్నిగారు పంపిన మొదటి విటుడు.

ఆ వస్తున్న మనిషిని క్రీగంట చూసింది. గళ్ళ చొక్కా, సన్నని పంచ కట్టుకొని ఉన్నాడు. నల్లగా, కోర మీసంతో భయంకరంగా కన బడుతున్నాడు. బ్రతికుంటే తన తండ్రి అలాగే ఉండేవాడు.

జానకి అచేతనంగా మంచం మీద కూచుంది. వచ్చినతను వెకి లిగా నవ్వుతూ జానకి వైపు చూసి జేబులో చెయ్యిపెట్టాడు. నాలుగు కాగితాలు తీసి ఇచ్చాడు. జానకి వైపు ఆశగా చూసాడు. అతని చేతిలో రెపరెపలాడుతున్న కాగి తాలను చూపులతోనే లెక్కపెట్టింది.

ఆ రాత్రికి జానకి శరీరం విలువ ఎనభై రూపాయలు!

తెలతెలవారబోయే సమయంలో ఓ రసిక చక్రవర్తి హస్తంమీద పడగానే ఒళ్ళు జలదరించింది. అప్రయత్నంగా అడుగులు వెనక్క

పడ్డాయి. కాని తప్పదు మనస్సును అదుపులో పెట్టుకొని లొంగి పోయింది.

"నీ పేరేంటి!" వచ్చినతను అడిగాడు.

"జానకి!" అస్పష్టంగా జవాబు ఇచ్చింది.

జానకిలో చైతన్యంలేదు. ఆ కళ్ళలో జీవంలేదు కదలికలో ఉద్వేగంలేదు. మనస్సు పరిపరి విధాలపోతుంది. నరకంలోమునుగుతుంది. వచ్చిన రసిక చక్రవర్తి స్వార్థానికి బలి అయిపోతుంది.

అతను స్వర్గంలో తేలియాడుతున్నాడు. జానకి శరీరమంతా తేళ్ళు ప్రాకినట్లయింది.

క్షణాలు రోజుల్లా గడిచాయి-నిముషాలు నెల్లా గడుస్తున్నాయి జానకికి.

ఐదు నిముషాలు పదినిముషాలు!

లోపలినుండి జానకికి ఏడుపు వినిపించింది. అది ఆరునెలల తన బాబుది!

ప్రాయంత్రం పాలులేక పడుకున్నాడు. వంట్లో కూడా బాగాలేదు. కేకలు తార స్థాయినందుకున్నాయి. ఉయ్యాలలో ని బాబు గిలగిలా గింజుకుంటున్నాడు. బాబు ఏడుపు గుడిసె నెగరేసుకు పోతుంది.

ఆయన వైపు దీనంగా చూసింది. తనను విడిచి పెట్టమని వేడుకుంది. తను గట్టిగా మాట్లాడ్డానికైనా వీలు కాకుండా ఉంది.

బలవంతాన లేవబోయింది. కాని కబంధ హస్తాలను విడిపించుకో లేకపోయింది.

రక్కింది—కరచింది — అరచింది. కాని లాభం లేకపోయింది.

అమాంతంగా లేవబోయింది. ఏ మాత్రం అవకాశం దొరకలేదు. ఒక్కసారిగా ఏడుపు ఎక్కువయింది. పులి వెంటాడుతున్న మేకలా గిలగిలా గింజుకుంటూంది జానకి. ఏడుపు వినలేక చెవులు మూసుకుంది.

అంతలో—ఒక్కసారి ఏడుపు ఆగిపోయింది.

జానకి మనస్సు స్థిమపడుతూంది. కాని కళ్ళల్లో బాబే కనిపిస్తున్నాడు. ఈ శవి ఎంత వేగంగా విడిస్తే అంత వేగంగా బాబును తీసుకోవాలి. వాడిని ఎత్తుకొని ముద్దులాడితే హాయిగా ఉంటుంది!

బాబు తన ప్రాణంతో సమానం. వాడిని ఎత్తుకుంటే కాని మనస్సు స్థిరంగా ఉండదు, కంటిమండి వస్తున్న నీటిని తుడుచుకుంది.

అతను వెళ్ళిన తరువాత మెల్లిగా

లేచి కూర్చుంది. ఇపుడు ఏడ్పు వినిపించడంలేదు. విడిపోయిన బట్టను ఒళ్ళంతా కప్పుకుని, ఉయ్యాల దగ్గరకు వెళ్ళి చూసింది.

అందులో బాబులేడు.

క్రిందకు చూసింది. నిప్పుతో ఉన్నకుంపటిలోపడి దీర్ఘ నిద్ర పోతున్న బాబు కనిపించాడు.

బాబు! తనకు లోకంలో మిగిలిన ఒక్కగానొక్క ఆశ! ఇక మంది ఆ ఆశకూడా మాయమైపోయింది. ఎవరికోసం తను ఇంత వరకూ దిగజారిందో, ఆ బాబే తనకికలేడు. ఆలోచించలేక పోయింది. కాళ్ళ క్రిందనున్న భూమి గిర్రున తిరుగుతూంది.

"బాబూ!" అంటూ పెద్దగా అరిచింది.

అంతలో తలుపులు తెరచుకొని ప్రక్కింటి పిన్నిగారు వచ్చారు. అరుస్తున్న జానకిని పట్టుకున్నారు ఆమెకు ఏమీ అర్థం కాలేదు.

"జానకీ! ఏమయిందమ్మా!" అంది.

అప్పటికి జానకి లేచికూర్చుంది. చుట్టూ చూసింది. ఎదురుగా ఉయ్యాలలో బాబు కూర్చున్నాడు. ప్రక్కనే పిన్నిగారు ఉన్నారు.

అయితే తనకు కలవచ్చిందన్న మాట! భోజనం చేసిన వెంటనే మంచంపై చేరబడడంవల్ల నిద్ర పట్టింది. ఆ నిద్రలో కల!

నిజంగా అలా జరిగితే?

అలా జరగకూడదు! తను వేశ్య కాకూడదు! ఏదో తొందరలో అలా అనుకున్నా, తను తప్పుడు త్రోవలో నడవలేదు. ఒకసారి కాలు జారిన ఆడది జీవితంలో మరెప్పుడూ బాగుపడలేదు

"పిన్నిగారూ నేను ఆ పని చెయ్యలేను. ఆయన్ని పిలవద్దు" అంది.

"ఏమమ్మా అలా అంటున్నావ్? ఆయనకు కబురు పంపానే. అయినా నీవు ఎలా జీవిస్తాననుకున్నావు?" అంది ఆవిడ.

"ఎలాగైనా జీవిస్తానుగాని ఈ విధంగా కాదు." అంటూ జానకి పిల్లవాడ్ని ఎత్తుకొని వేగంగా గుడిసెనుండి బయటకు వచ్చింది.

తను ఈ ఊరు కాకపోతే ఇంకొక వూరులోనైనా బ్రతకగలదు. పిల్లలకు ట్యూషన్ చెప్పైనా జీవించవచ్చును, ఏ స్త్రీ సంక్షేమ కేంద్రానికైనా వెళ్ళవచ్చునని — వేగంగా, అతివేగంగా రైల్వే స్టేషనువైపు అడుగులు వేసింది. ★